23.07.2020

## శంకరాభరణం

శరణు కపీశ్వర శరణం బనిలజ
సరవి నెంచ నీసరి యిఁక వేరీ. ॥ పల్లవి ॥

పుట్టిననాఁడే భువనములెరఁగఁగ
పట్టితి సూర్యునిఁ బండనుచు
ముట్టినచుక్కలు మోవఁగఁ బెరిగితి
విట్టిప్రతాపివి యెదురేదయ్యా. ॥ శర ॥

అంపినయప్పుడె యంబుధి దాఁటితి
వింపులు సీతకు నిచ్చితివి
సంపద మెరయుచు సంజీవి దెచ్చితి
పెంపును సొంపును బేర్కొనవశమా. ॥ శర ॥

చెదరక నేఁడే శ్రీ వేంకటగిరిఁ
గదిసి రాముకృప గైకొంటి
వదలక నీకృపవాఁడనైతి నిదె
యెదుటనె కాచితి విఁకఁ గడమేమి. ॥ శర ॥ 421

Scanned with CamScanner